# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

బుధవారం / 07.02.2024

# కేసీఆర్ సర్కార్ అవినీతిని ఊరూరా చాటి చెప్పండి - సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



**తెలంగాణవీణ, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్ల కోసం కేసీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని ఊరూరా చాటిచెప్పాలని పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలకు సూచించారు. లోక్‌సభ ఎన్నికల అంశంపై జరిగిన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ భేటీలో దిశానిర్దేశం చేసిన ఆయన, ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా అభ్యర్థుల ఎంపిక, నేతల పనితీరు ఉండాలన్నారు. ప్రాజెక్టులను ప్రభుత్వం కృష్ణా బోర్డుకు అప్పగించిందంటూ కేసీఆర్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.ప్రాజెక్టులను ప్రభుత్వం కృష్ణా బోర్డుకు అప్పగించిందంటూ దుష్ప్రచారం చేసి, కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు కేసీఆర్ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రేవంత్‌రెడ్డి నేతలకు తెలిపారు. మేడిగడ్డ అవినీతిపై విచారణ, కఠిన చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో, దీని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రాజెక్టులు బోర్డుకు అప్పగించారంటూ కేసీఆర్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీన్ని పార్టీ నేతలంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# యాదాద్రి కొండపైకి ఆటోల అనుమతి



- యాదాద్రి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త
- యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలని నిర్ణయం
- ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఫిబ్రవరి 11 నుంచి మొదటి ఘాట్ రోడ్డు ద్వారా ఆటోలను కొండపైకి అనుమతించాలని నిర్ణయించినట్లు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రకటన
- కొండపైకి షిఫ్టుల వారీగా రోజుకు 100 ఆటోలు

# 'కృష్ణాజలాల్లో రాష్ట్ర హక్కుల కోసం పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదు - కేసీఆర్



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** కృష్ణాజలాల్లో రాష్ట్ర హక్కుల కోసం పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదని తెలంగాణ ప్రయోజనాల కోసం చేపడుతున్న ఉద్యమమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. నల్గొండ బహిరంగ సభకు అన్ని మండలాల నుంచి ప్రాతినిథ్యం ఉండేలా దృష్టి సారించాలని, గ్రామాల్లో చర్చించేందుకు వీలుగా యువత ఎక్కువగా తరలివచ్చేలా చూడాలని తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వంపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలే కొట్టుకుంటారని, హామీలు అమలు చేయకపోతే ప్రజలు తిరగబడతారన్నారు.నల్గొండ సభ అడ్డుకుంటాననేందుకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎవరని కేసీఆర్ ప్రశ్నించారు. సభను అడ్డుకునేది ఎవరని, ఎట్ల పెట్టుకోనివ్వరో చూద్దామని అన్నారు. నల్గొండ సభ కోసం వెంటనే దరఖాస్తు చేయాలని నేతలను ఆదేశించారు. అనుమతి ఇవ్వకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని నేతలకు స్పష్టం చేశారు. 12 నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమించారు. మిగిలిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని ప్రతి మండలం నుంచి సభకు ప్రాతినిథ్యం ఉండాలని సూచించారు. వీలైనంత వరకు సభకు యువత వచ్చేలా చూడాలని, వారి ద్వారా గ్రామాల్లో చర్చ జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. నల్గొండ సభ కంటే ముందే నియోజకవర్గ, మండల స్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- రైల్వే జీఎం, ఇతర ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న కేంద్రమంత్రి
- రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- గతేడాది ఈ పనులకు శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ
- మొత్తం మూడు దశల్లో పనులు జరుగుతుండగా మొదటి దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయి
- ప్లాట్‌ఫామ్ 1, 10,లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కోసం నిర్మిస్తున్న బవన నిర్మాణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి

**తెలంగాణవీణ,హైదరాబాద్ :** కేంద్రప్రభుత్వం రూ.715 కోట్లతో.. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు చాలా వేగంగా సాగుతున్నాయి. గతేడాది ప్రధానమంత్రి చేతుల మీదుగా.. ఈ రైల్వే స్టేషన్ ను అట్టహాసంగా ప్రారంభించుకున్నసంగతి తెలిసిందే. ఈ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేసేందుకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు దక్షిణమధ్యరైల్వే జీఎం, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగానే ఈ రోజు అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. మొత్తం మూడు దశల్లో స్టేషన్ నిర్మాణ పనులను సంకల్పించగా.. మొదటిదశ పనులు



శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పనులు జరుగుతున్న తీరును దక్షిణమధ్య రైల్వే జీఎం శ్రీ అనిల్ కుమార్ జైన్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే కేంద్రస్థానమైన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో.. విమానాశ్రయం స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్రప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో ఇందుకోసం రూ.715 కోట్లను కేటాయించింది. రైల్వేస్టేషన్ ఆధునీకరణతోపాటుగా.. స్టేషన్‌కు నలువైపులా రోడ్ల వెడల్పు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిశ్చయించింది.

# జి హెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం..




**తెలంగాణవీణ,హైదరాబాద్ :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశంలో హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి రవాణా, బిసి సంక్షేమ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. సమీక్షలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ రోనాల్డ్ రోస్ మెట్రో వాటర్ వర్క్స్ ఏం డి సుదర్శన్ రెడ్డి ఇ వి డి ఏం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనుధీప్, ఆయా విభాగాల హెచ్ ఓ డి లు, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తెలంగాణవీణ,జాతీయం :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ వీడియో క్లిప్‌లో రాష్ట్రపతి ముర్ము మెట్రోలో ప్రయాణిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది.

# తెలంగాణ భవన్ లో మన్నె క్రిశాంక్ ప్రెస్ మీట్



**మన్నె క్రిశాంక్ కామెంట్స్ :**

నకిలీ కంపెనీ లతో సీఎం ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారు
దావోస్ కు వెళ్లి అదే పని చేశారు
చంద్రబాబు సీఎం గా ఉన్న సమయంలో మెయిన్ హార్ట్ అనే సంస్థకు ప్రాధాన్యత ఇచ్చారు
ఇప్పుడు ఈ సీఎం రేవంత్ అదే సంస్థకు మూసీ అభివృద్ధి పనులు అప్పగిస్తున్నారు
రేవంత్ స్కామ్ స్టార్
రోజుకో నకిలీ సంస్థను రాష్ట్రానికి తె స్తున్నట్లు తప్పుడు ప్రకటనలూ చేస్తున్నారు
మోసగాళ్ల కు సీఎం రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు
నకిలీ కంపెనీలకు రాష్ట్ర ప్రాజెక్టులను అప్పగిస్తున్నారు
ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అదే చేశారు
ప్రస్తుతం చంద్రబాబు దారిలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు
కాంగ్రెస్ పార్టీలో ఎంపీ టిక్కెట్ల కోసం వారసత్వ పోరు జరుగుతోంది
ఎంపీ టిక్కెట్ రేసులో వెనకపడ్డానని మైనంపల్లి అనుకుంటున్నారు.
కాంగ్రెస్ ను ఎంపీ టికెట్ అడుగుతున్న మైనంపల్లి వార్తల్లో ఉండాలని అడ్డమైన ముచ్చట్లు చెబుతున్నారు
మైనంపల్లి హన్మంతరావు ఫ్రస్టేషన్ లో ఉన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ రైళ్లకు ఆదరణ ఉంది. ఇతర రైళ్ల కంటే వీటికే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తోంది. ఇప్పటి వరకు వందే భారత్‌లో కుర్చీ సేవలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వస్తున్న డిమాండ్ దృష్ట్యా స్లీపర్ కోచ్‌లను ప్రవేశపెట్టాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక సదుపాయాలతో కోచ్‌లను సిద్ధం చేశారు. వాటిని నమోదు చేసేందుకు అధికారులు తేదీని ఖరారు చేశారు. వందే భారత్ రైళ్లు ఇప్పటి వరకు ఉదయం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. టిక్కెట్ ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇతర రైళ్ల కంటే వేగంగా మరియు సౌకర్యవంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడంతో ప్రయాణికులు వీటిని ఇష్టపడతారు. దీంతో సుదూర మార్గాల్లో స్లీపర్ కోచ్‌లతో కూడిన కొత్త రైళ్లను ప్రవేశపెట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. భారతదేశం యొక్క స్లీపర్ రైళ్లు మార్చి-ఏప్రిల్ నుండి ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. ఢిల్లీ-ముంబై మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించనున్నట్లు అధికారులు

# ఏపీ వార్షిక బడ్జెట్ రూ. 2,86, 389 కోట్లు



**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టారు. మహాత్మగాంధీ సందేశంతో బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. మేనిఫెస్టోను సీఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావించారని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్నామని తెలిపారు. బుగ్గన, ఆర్థిక మంత్రి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అంబేద్కర్ లాంటి దార్శనికుల ఆలోచనలతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్ర సమస్యల్ని పాత, మూసపద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంభించామని ఆయన తెలిపారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా ప్రభుత్వ చర్యలు తీసుకుందన్నారు. పాలనా విభాగాలను పునర్వ్యవస్థీకరించి అన్ని వర్గాల వారికీ సాధికారిత అందించామన్నారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం చేసేలా ఆంగ్ల మాధ్యమ విద్యను మా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. 1000 పాఠశాలలోని 4,39,395 మంది విద్యార్థులను సీబీఎస్ఈ పరిధిలోకి తీసుకువచ్చామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ పాఠ్యప్రణాళిక, ప్రతీ విద్యార్థికి టోఫెల్ ధృవీకరణ పత్రాన్ని అందించేలా ప్రయత్నం చేశామన్నారు. కొత్త పారిశ్రామిక విధానంతో సంపన్న ఆంధ్రా, రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో భూభద్ర

# రేపటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీ హాలులో సమావేశం.
- సమావేశంలో పాల్గొన్న మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి,అసెంబ్లీ,ఇతర ప్రభుత్వ అధికారులు.



# ఏపీ నుంచి అయోధ్యకు ప్రత్యేక రైలు.. ప్రారంభించిన పురంధేశ్వరి



**తెలంగాణవీణ,ఏపీ బ్యూరో :** ఏపీలోని గుంటూరు రైల్వేస్టేషన్‌లో గుంటూరు నుంచి అయోధ్యకు వెళ్తున్న ప్రత్యేక రైలును ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్య కుమార్, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఏపీ నుండి అయోధ్యకు వెళుతున్న మొదటి రైలు ఇదేనని.. వేలాది మంది భక్తులను అయోధ్యకు పంపిస్తున్న పుణ్యం ఏపీకి దక్కుతుందన్నారు. శ్రీరాముని చల్లని చూపు ఏపీపై ఉండాలన్నారు. అయోధ్యలో రాముని చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం బీజేపీ కల అని.. దాన్ని నిజం చేసిన నాయకుడు ప్రధాని మోడీ అంటూ కొనియాడారు.